







కమాన్‌పూర్‌లోని ఆదివరాహస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు, సుల్తానాబాద్ వేణుగోపాల స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు, కాల్వశ్రీరాంపూర్‌లో భక్తుల పూజలు

ఘనంగా వైకుంఠ ఏకాదశి..


- ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు
- పెద్దకల్వలలో స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి మండలం పెద్దకల్వల క్యాంపులోని శ్రీఅలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు జరిగాయి. కలె క్టర్ శ్రీకోయ శ్రీహర్ష సతీసమేతంగా స్వామివారిని దర్శిం చుకున్నారు. అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్ బొంకూరి శంకర్, ప్రధాన అర్చకులు రంగాచార్యులు, కమిటీ సభ్యులు భక్తులు వైకుంఠ ఏకాదశి సేవ జరిపించారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్, కోటగిరి శ్రీకాంత్, రాజ్‌కుమార్, సురేష్, రాజప్ర సాద్, శివ ప్రసాద్, రాకేష్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ (ఆంధ్రజ్యోతి) : సుల్తానాబాద్‌లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడా యి. వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుప్పావై పాశురాల నివేదన అనంతరం మూలస్వామికి విశేష అలంకరణలు చేశారు. ఉత్సవ మూర్తుల తో ఆలయం ఆవరణలో శోభాయాత్ర నిర్వహిం చారు. ఆలయ చైర్మన్ పల్లా సదాలక్ష్మి మురళి, సౌమిత్రి వెంకటచారి వసుధ, శ్రా వణ్ కుమార్ హరిణి, సాదుల సునిత సుగుణాకర్ పాల్గొన్నారు.

నీరుకుళ్ల భూనీళా సమేత రంగనాయక స్వామి ఆల యంలో వేడుక లు వైభవంగా జరిగాయి. స్వామి వారికి భక్తు లు సంకీర్తనలు భజన లు చేశారు. అనంతరం స్వామివారిని మాఢ వీధుల్లో ఊరేగించారు. అనం తరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం చేశారు. అలాగే మండలంలోని చిన్నకలువల, సుద్దాల, కనుకుల, రాము నిపల్లి, గర్రెపల్లి, బొంతకుంట పల్లి, ఐతరాజుపల్లి గ్రామాల్లో వేడుకలు జరుపుకున్నారు.

కాల్వశ్రీరాంపూర్ (ఆంధ్రజ్యోతి) : కాల్వశ్రీరాంపూర్‌లోని శ్రీసీతారామచంద్ర స్వామి, హరిహర క్షేత్రం పెగడపల్లి శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. పలు ఆలయాల్లో అర్చకులు ఏకాదశి విశిష్టతను వివరించారు.



[illegible]లో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

ధర్మారం (ఆంధ్రజ్యోతి) : మండల వ్యాప్తంగా వేడుకలు నిర్వహిం చారు. రచ్చపల్లి, దొంగతుర్తి గోపాల్‌రావుపేట, నందిమేడారం, ధర్మారం లోని దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు చెల్లించారు. ధర్మారంలోని అమ్మ భగ వాన్ ఆలయానికి భక్తులు తరవచ్చి దర్శించుకున్నారు. ఆలయప్రాంగ ణంలో మహిళలు రంగవల్లిని నిర్వహించారు.

జూలపల్లి (ఆంధ్రజ్యోతి) : మం డలకేంద్రంతో పాటు అయా గ్రామా ల్లోని ప్రజలు శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. మొక్కులు తీర్చుకునేం దుకు వైష్ణవ ఆలయాలకు తరలి వెళ్లారు.

కమాన్‌పూర్ (ఆంధ్రజ్యోతి) : మండ ల కేంద్రంలోని ఆదివరహస్వామి కల్యాణ మండపంలో స్వామివారిని భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజ కార్యక్ర మం జరిగింది. స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకొని భక్తు లు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి భక్తులు పొటెత్తారు.

మంథని (ఆంధ్రజ్యోతి) : స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి, శ్రీమంత్ర కూట గోపీజన వల్లభ ఆలయాల్లో ఏకాదశి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉత్తర ద్వారం ద్వార దర్శనం అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, కాంగ్రెస్ నాయకుడు శ్రీనుబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ-సురేష్‌రెడ్డిలు పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ కనిపించింది.

కోల్‌సిటీటౌన్ (ఆంధ్రజ్యోతి): గోదావరిఖనిలోని కోదండ రామాల యంలో తెల్లవారు జామున 5గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉత్తరద్వారంగా ఉత్సవ విగ్రహాలకు పూజలు చేయగా భక్తు లు దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, సతీమణి మనాలీఠాకూర్, కుటుంబ సభ్యులు కోదండ రామాయలంలో సీతాసమేతకోదండ రామస్వామిని దర్శించుకొని ప్రత్యే క పూజలు చేశారు. అలాగే కళ్యాణ్‌నగర్‌లోని లక్ష్మీనారాయణస్వామి ఆలయం, బస్‌డిపో సమీపంలోని కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

రామగిరి (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా ముక్కోటి ఏకదశి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. వేడు కలకు పెద్దసంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆలయాల్లో విశేష పూజలు జరిగా యి. భక్తుల ఇబ్బంది కలుగకుండా ఆలయాల కమిటీలు ప్రత్యేక ఏర్పా ట్లను చేపట్టాయి.

పాలకుర్తి (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని పలు ఆలయాల్లో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అయా ఆలయాల్లో వెలసిన దేవతామూర్తులను దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశా రు. వేమునూర్ గ్రామంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రామగిరి కొదండరామాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



పెద్దకల్వలలో స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష



నీరుకుల్లలో రంగనాయక స్వామికి సంకీర్తనలు పాడుతున్న భక్తులు

న్యూస్ బాక్స్

బొగ్గు దందాపై రైల్వే శాఖ దృష్టి

కోల్‌సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రామగుండంలో బొగ్గు దందా శీర్షిక ప్రచురితమైన కథనంపై రైల్వేశాఖ దృష్టి పెట్టిం ది. రైల్వే వ్యాగన్ల నుంచి బొగ్గు చోరీ జరు గుతుండడాన్ని సీరియస్‌గా తీసుకుంది. రైల్వేఇంటలిజెన్స్ రంగంలోకి దిగింది. ఏయే ప్రాంతాల్లో చోరీ జరుగుతుంది, ఎవ రెవరు పాత్ర ఉందని ఆరా తీస్తున్నారు. అలాగే రైల్వే శాఖకు చెందిన సిబ్బంది ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలపై కూడా దృష్టి పెట్టినట్టు సమాచారం. చోరీ జరుగుతున్న బొగ్గు ఎక్కడెక్కడికి వెళుతుంది, రైల్వే పోలీ సుల విధి నిర్వహణ పట్ల కూడా ఆరా తీస్తున్నట్టు సమాచారం.

ఓదెల రైల్వే గేటు నుంచి రాకపోకలు నిలిపివేత

ఓదెల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న 31వ గేట్ ద్వారా మూడు రోజుల పాటు రాకపోకలు నిలిపివేస్తున్నట్లు పెద్ద పల్లి సీనియర్ సెక్షన్ ఇంజనీర్ తెలిపారు. శనివారం నుంచి 13 వరకు రైల్వే గేట్‌లో మరమ్మతు పనులు చేపడుతున్నట్లు, మం డలంలోని పలుగ్రామాలకు చెందిన వాహ నదారులు, ప్రజాప్రతినిధులు సహకరించా లని కోరారు.

రేపు ముగ్గుల పోటీలు


పెద్దపల్లి కల్చరల్, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి) : జిల్లా కేంద్రంలోని వైశ్యభవన్‌లో ఈనెల 12న ముగ్గుల పోటీలు నిర్వహించ నున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ పేర్కొన్నారు. స్థాని క పెద్దపల్లి జిల్లా గ్రంథాలయంలో శుక్రవా రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ సంక్రాంతిని పురస్కరించుకోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆధ్వర్యంలో ఈనెల 12న పెద్దపల్లిలోని ఆర్య వైశ్య భవనంలో ముగ్గుల పోటీ నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల మ హిళలు, యువతులు జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ పక్కనగల గ్రంథాల యంలో పేర్లు నమోదుచేసుకోవాలన్నారు.

రేపు జాతీయ యువజన దినోత్సవం

పెద్దపల్లి కల్చరల్, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి) : స్వామి వివేకానంద జయంతి వేడుకలను కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్ట రేట్ సమావేశ మందిరంలో నిర్వహించను న్నట్లు జిల్లా పాలకవర్గం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో యువజ నులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నా యకులు, అధికారులు పాల్గొని విజయవం తం చేయాలని కోరారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా మల్క కొమురయ్య

పెద్దపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మార్చి నెలా ఖరులో జరగనున్న కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మల్క కొమురయ్య పేరును ఆ పార్టీ ప్రకటించింది. ఆయన పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని బందంపల్లికి చెందిన వ్యక్తి. ఇదే నియోజకవర్గానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంగారెడ్డికి చెందిన సి అంజిరెడ్డి, నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్య ర్థిగా వరంగల్‌కు చెందిన పులి సరోత్తంరెడ్డి పేరును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం ప్రకటించారు. పెద్దపల్లికి చెందిన 66 ఏళ్ల మల్క కొమురయ్య హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. స్థాని కంగా కూడా ఆస్తులు, వ్యాపార సంస్థలు ఉన్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఈ చదివిన కొము రయ్య పాఠశాలలు స్థాపించి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. పెద్ద పల్లి, హైద రాబాద్, నిర్మల్‌లో పల్లవి విద్యా సంస్థలు నడుస్తు న్నాయి. పల్లవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టి ట్యూషన్స్ చైర్మన్‌గా ఆయన వ్యవహ రిస్తున్నారు. విద్యా సంస్థల నిర్వాహకుడు, విద్యా వేత్తగా నాణ్యమైన విద్యను ప్రోత్సహించడానికి ఆపారమైన కృషి చేశారు. మొదటి నుంచి ఆయన సంఘ్ కార్యకర్తగా పని చేశారు. ఆర్ ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో సన్నిహిత సంబం ధాలు ఉన్నాయి. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కా జ్‌గిరి నుంచి టికెట్ ఆశించారు. అయితే పార్టీ అధి ష్ఠానం ఈటల రాజేందర్‌కు టికెట్ ఇవ్వడంతో ఆయన గెలుపు కోసం కృషి చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో ఉన్న పరిచయాలు, సంఘ్ కార్యకర్తగా పని చేయడం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టికెట్ రావడానికి దోహద పడ్డాయి.



మల్క కొమురయ్య(ఫైల్)

పార్టీ అధిష్ఠానం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో కొమురయ్య ఉపాధ్యాయుల మద్దతు కూడగట్టే పనిలో నిమగ్నమయ్యారు. కొన్ని రోజులుగా కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధాయులు, ఆయా సంఘాల ప్రతినిధులను కలుస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. మల్క కొమురయ్యకు పార్టీ అధిష్ఠానం టికెట్ ఖరారు చేయడంతో పెద్దపల్లికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



ఈసాలతక్కళ్లపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

పాలకుర్తి, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి) : మండల పరిధిలోని ఈసాల తక్కళ్లపల్లిలో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పలు అభివృద్ధి పనులను ప్రారం భించారు. డబుల్‌రోడ్డు నిర్మాణ పను లతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. డీఎంఎఫ్‌టీ నిధులు కోటి పది లక్షల రూ పాయలతో గ్రామశివారు వరకు రోడ్డును నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న కుల సంఘాల కమ్యూనిటీ భవనాలను సందర్శించి త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు పూర్తిచేయి స్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మక్కాన్‌సింగ్ సేవా సమితి చైర్‌పర్సన్ మనాలి ఠాకూ ర్,రామగుండం ఏఎంసీ చైర్మన్ గడ్డం తిరు పతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీని వాస్, నాయకులు బయ్యపు మనోహర్‌రెడ్డి, పర్శవేణి శ్రీనివాస్, పాత రవిందర్, తోట ప్రశాంత్, ఎంపీడీవో అల్లం పూర్ణచంద ర్‌రావు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

- డీఈవో మాధవి

కోల్‌సిటీటౌన్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పిల్లలకు విద్యతో పాటు మానసికోల్లాసానికి క్రీడ లు ముఖ్యమని జిల్లా విద్యాధికారి మాధవి అన్నా రు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణను అలవర్చు కోవడం వల్ల జీవితంలో మంచిస్థాయికి ఎదుగు తారన్నారు. శుక్రవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆపిల్ కిడ్స్ పాఠశాల వార్షిక క్రీడా, సాంస్కృతిక దినోత్సవ వేడుక ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి గా హాజరైన డీఈవో మాధవి, సింగరేణి ఆర్‌జీ-1 ఎస్‌ఓటూ జీఎం గోపాల్‌సింగ్ హాజరై జ్యోతిప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని గెలవాలన్న కాంక్షతో మరింత నైపుణ్యాన్ని పెం పొందించుకోవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యలో రాణిస్తూ తల్లిదండ్రుల కలలను నిజం చేసి వారు గర్వించే స్థాయిలో ఉండాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దెల్లి తేజస్వినిప్రకాష్, బాలరాజ్‌కుమార్, లయన్స్‌క్లబ్ సభ్యులు గంగాధర్, కె.రాజేందర్, రామస్వామి, తిలక్‌చక్రవర్తి, ట్రస్మా నాయకులు సమ్మారావు, కొత్త శ్రీనివాస్ రెడ్డి, కంది రవీందర్‌రెడ్డి, అంజారెడ్డి, చందుపట్ల తిరుపతిరెడ్డి, మగువ సభ్యులు డాక్టర్ లక్ష్మీవాణి, పాఠశాల ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న డీఈవో మాధవి

జర్నలిస్టు హత్యను ఖండించిన ప్రజాసంఘాల నాయకులు

గోదావరిఖని, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఇటీవల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో రిపోర్టర్ ముఖేష్ చంద్రకర్ హత్యను పలువురు ప్రజాసం ఘాల నాయకులు ఖండించారు. శుక్రవారం గోదావరిఖని పట్టణంలోని స్నేహసాహితీ గ్రంథాలయం ఆవరణలో సంస్మరణ సభ నిర్వహించి నివాళులర్పించారు.టీయూడబ్ల్యూజే ఐజేయూ జాతీయ కౌన్సిల్ మెంబర్ కోల లక్ష్మణ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో దాడుల నివారణ కమిటీ జిల్లా కన్వీ నర్ సీపెల్లి రాజేశం, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురభి శ్రీధర్, రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షుడు ముడిమడుగుల మల్ల య్య, ప్రధానకార్యదర్శి ఎరుకల రాజయ్య, సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర గౌడ సంఘం నాయకులు సింగం సత్తయ్యగౌడ్, స్నేహసా హితీ గ్రంథాలయ చైర్మన్ ఏలేశ్వరం వెంకే శ్వర్, పొరేటి వెంకటరెడ్డి, రిటైర్డ్ ఏఎస్ఐ పో చమల్లు, ప్రొఫెసర్ సుధాకర్ పాల్గొన్నారు.



కోల్ ట్రాన్స్‌పోర్టులో గోల్‌మాల్

- రూ.10కోట్ల అవినీతికి తెరలేపిన కాంట్రాక్టర్
- రవాణా నిలిపివేసిన ఎన్‌టీపీసీ

సింగరేణి నుంచి ఎన్‌టీపీసీకి బొగ్గు రవాణా చేసే ఓ కాంట్రాక్టర్ రూ.10కోట్ల మేర అక్రమానికి పాల్పడ్డాడు. కర్ణాటకలోని కుడిగి ప్రాజెక్టుకు అవసరాల కోసం సింగరేణి నుంచి ఎన్‌టీపీసీ నాలుగు మాసాల క్రితం బొగ్గు కొనుగోలు చేసింది. సింగరేణి నుంచి జీ10, జీ11 గ్రేడ్ బొగ్గును కుడిగి ప్రాజెక్టుకు ఎన్‌టీపీసీ తీసుకెళ్లాల్సి ఉంది. మహారాష్ట్రకు చెందిన ఒక కోల్ ట్రాన్స్‌పోర్టర్ ఈ టెండర్ దక్కించుకున్నాడు. సింగరేణి నుంచి వెళ్లిన జీ10, జీ11 బొగ్గులో కోల్ యాష్, కోల్ బరానీ కలిపి అవినీతికి పాల్పడ్డాడు. ఈ అంశాన్ని ఎన్‌టీపీసీ పసిగట్టింది. 6

రామగుండంలో పారిశుధ్య లోపాలపై కలెక్టర్ సీరియస్

- శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లకు మెమోలు

కోల్‌సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రామగుండం నగరపాలక సంస్థలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టిన కలెక్టర్ శ్రీహర్ష ఇప్పటికే అవుట్ సోర్సింగ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ల జోన్‌లలో మార్పులు చేయించారు. ఇప్పుడు నగరంలో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. ఈనెల 9న నగరంలో పర్యటించిన కలెక్టర్ స్థానిక 38వ డివిజన్ ఇందిరానగర్ వద్ద చెత్త కుప్పలు వేయడం గమనించారు. ఈ విషయంపై కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్, రామగుండం కమిషనర్ అరుణశ్రీకి ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, అవుట్ సోర్సింగ్ శానిటరీ సూపర్‌వైజర్ సంపత్‌లకు మెమోలు జారీ చేశారు. రెండు రోజుల్లో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని, లేకుంటే క్రమశిక్షణ చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

ముక్కోటి శోభ


కొండగట్టులో ఉత్సవమూర్తులు

- వైభవంగా వైకుంఠ ఏకాదశి
- ఉత్తర ద్వారం గుండా స్వామి వారలను దర్శించుకున్న భక్తులు

ధర్మపురి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి, వేములవాడ, కొండగట్టు ఆలయాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారలను ఉత్తరద్వారం గుండా దర్శించుకున్నారు.

● ధర్మపురి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు ఉత్తర ద్వారం తెరిచారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు, ఎస్పీ అశోక్‌కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారందరికీ స్వామివారి శేషవస్త్రం కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

వేములవాడలో..

వేములవాడ కల్చరల్ : ముక్కోటి ఏకాదశి వేడుకలు వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించారు. ఈవో వినోద్‌రెడ్డి నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం పార్వతిసమేత రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీఅనంతపద్మనాభస్వామి వారలను పల్లకి సేవపై ఉత్తర ద్వారా ప్రవేశం చేపట్టారు.

కొండగట్టులో..

మల్యాల : కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేకువ జామున వైభవంగా పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం చేశారు. దేవస్థానం తరపున పట్టువస్త్రాలను బహూకరించారు. ప్రత్యేకించి అలంకరించిన శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయ ఉత్తర ద్వారం వద్ద ప్రతిష్ఠించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్తరద్వారం గుండా ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి నీరజ ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు పాల్గొన్నారు.


ధర్మపురి లక్ష్మీనరసింహ ఆలయంలో స్వామివారి ఊరేగింపు


ధర్మపురిలో భక్తుల క్యూ


కొండగట్టులో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


వేములవాడలో పల్లకి సేవపై ఆలయంలోకి ప్రవేశిస్తున్న స్వామివారలు


రాజన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

శంకరపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామ శివారులో శుక్రవారం కారు బైక్‌ను ఢీ కొట్టిన ప్రమాదం లో ఓ మహిళకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన సుజాత అనే మహిళ జమ్మికుంటలో ఉద్యోగం ముగించుకొని ఓ వ్యక్తితో స్వగ్రామానికి వెళ్తున్నది. ఈ క్రమంలో ఆముదాపల్లి గ్రామ శివారులో కారు బైక్‌ను ఢీ కొట్టడంతో వెనుక కూర్చున్న సుజాత కింద పడడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు సుజాతను కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

గన్నేరువరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గంజాయిని తరలిస్తున్న ముగ్గురు యువకులను శుక్రవారం గన్నేరువరం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై తాండ్ర నరేష్ తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామశివారులో శుక్రవారం వాహనాల తనిఖీని నిర్వహించారు. రెండు బైకులపై ముగ్గురు యువకులు గునుకుల కొండాపూర్ వైపు వెళుతుండగా అనుమానించిన పోలీసులు తనిఖీ చేయగా వంద గ్రాముల గంజాయి లభించింది. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేముల వివేక్, చిగురుమామిడి మండలం ముదిమా ణిక్యం గ్రామానికి చెందిన నిమ్మకంటి శివ, గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కాట గణేశ్ అనే వ్యక్తుల నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు రెండు బైకులు, మూడు ఫోన్‌లను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తాండ్ర నరేష్ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు ఐదు వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు.


గంజాయితో పట్టుబడ్డ యువకులు

ప్రయాణికులపైకి దూసుకువెళ్లిన లారీ

● ఒకరి మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

సుల్తానాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపైకి ఓ లారీ దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతిచెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకలువల ఎస్సీ కాలనీకి చెందిన కలువల శంకరమ్మ(45), నారాయణపూర్ గ్రామానికి చెందిన వేల్పుల సూరమ్మ బస్సు కోసం ఎదురుచూస్తుండగా, కరీంనగర్ వైపు నుంచి పెద్దపల్లి వైపు ఎరువుల లోడ్‌తో వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో ప్రయాణికుల పైకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కలువల శంకరమ్మ మృతిచెందగా, వేల్పుల సూరమ్మతో పాటు పెరుకపల్లికి చెందిన ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాస్‌లు గాయపడ్డారు. వారిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్ తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి ప్రమాదాన్ని పరిశీలించారు.

పోచమ్మ మైదానంలోని నిర్మాణాల తొలగింపు

కోల్‌సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని పోచమ్మ మైదానంలోని మున్సిప ల్ షాపింగ్ కాంప్లెక్స్ ముందున్న నిర్మాణాల ను శుక్రవారం సాయంత్రం నగరపాల క సంస్థ తొలగించింది. సుమారు రూ.8కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ వినియోగం లోకి రాక మూలనపడి ఉంది. కాంప్లెక్స్ నిర్మాణానికి గతంలో పోచమ్మ మైదానంలో ఉన్న మున్సిపల్ మార్కెట్, సింగరేణి బ్యారెక్స్, ఐఎన్‌టీయూసీ కార్యాలయం తదితర షాపులను అప్పటి పాలకవర్గం తొలగించింది. తరువాత సింగరేణి ఆ స్థలాన్ని అధికారికంగా మున్సిపల్‌కు అప్పగించ డంతో డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఆ స్థలం చుట్టూ మున్సిపల్ ఫెన్సింగ్ కూడా వేసింది. తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పట్టాదారులుగా చెప్పుకుంటున్న వారు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేయడం, అప్పటి కమిషనర్ డీటీసీపీ అనుమతులు ఉన్న స్థలానికి ఎల్ఆర్ఎ స్‌లు, ప్రహరీ నిర్మాణ అనుమతులు ఇవ్వడం వివాదం రేపింది. కొందరు ఆ స్థలంలో భవనాలు నిర్మించారు. దీనిపై సింగరేణి ఎవిక్షణ్ జరిపి షాపులను సీజ్ చేసింది. హైకోర్టులో సింగరేణి కేసు వేసింది. సింగరేణి ప్రభుత్వానికి అప్పగించిన ఈ స్థలంపై వివాదం కొనసాగుతూనే ఉన్నది. శుక్రవారం పోచమ్మ మైదానంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ముందున్న నిర్మాణాలను కార్పొరేషన్ కూల్చివేసింది.


నిర్మాణాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

బాలిక కిడ్నాప్ కథ సుఖాంతం

- బాలల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో అమ్మమ్మకు అప్పగింత
- ముగ్గురి నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న సన్నిధిలో గత నెల 23న కిడ్నాప్‌నకు గురైన నాలుగేళ్ల బాలిక కథ సుఖాంతమైంది. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు బాలికను బాలల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆమె అమ్మమ్మకు అప్పగించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చింతలపల్లికి చెందిన సింగారపు లాస్య మతిస్థిమితం కోల్పోయి భర్త మధుతో దూరంగా ఉంటోంది. లాస్య తన కూతురు సింగారపు అద్విత (4)తో కలిసి రాజన్న దర్శనానికి వచ్చింది. మహబూబాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు మహిళలు కూడా అదే సమయంలో రాజన్న దర్శనానికి వచ్చారు. లాస్యతో చనువుగా ఉండి అందరూ కలిసి రాజన్న సన్నిధిలో నిద్రచేసి మొక్కు లు తీర్చుకున్నారు. లాస్యకు మతిస్థిమితం సరిగా లేక బాలికను పట్టించుకోవడం లేదని గ్రహించిన వారు ఆ బాలికను దగ్గరికి తీసుకొని డిసెంబరు 23న ఎత్తుకెళ్లారు. బాలిక మేనమామ లాస్యను వెతుక్కుంటూ వేములవాడ వచ్చి ఆమెతో పాటు అద్విత లేక పోవడం గుర్తించాడు. తన కోడలు కనిపించడంలేదని డిసెంబరు 30న పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. బాలిక తల్లి మతి స్థిమితం కోల్పోవడంతో, పోలీసులకు అవసరమైన సమాచారం అందించలేక పోయింది. బాలిక ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. వేములవాడతో పాటు వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా బస్టాండ్‌లలో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. నిందితులు మహబూబాబాద్ జిల్లాలోని ఒక గ్రామంలో ఉన్న ట్లు తెలుసుకు న్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మిలట్రీ కాలనీకి చెందిన శ్రీరామోజీ వెంకటన ర్సమ్మ (50), గంభీరపు అంజవ్వ (40), అదే జిల్లాలోని మల్యాల గ్రామానికి చెందిన కున పురి ఉప్పలమ్మ(55) బాలికను అపహరించిన ట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని రిమాం డ్‌కు తరలించారు. లాస్య పరిస్థితి బాగా లేకపో వడంతో బాలిక అద్వితను జిల్లా కేంద్రంలోని బాలల సంరక్షణ సమితి చైర్మన్ కంటం అంజయ్యకు అప్పగించారు. ఈ మేరకు అనంతరం బాలిక అమ్మమ్మకు అధికారులు అప్పగించారు. కేసును ఛేదించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సదన్‌కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేశ్, జునైద్, కానిస్టేబుళ్లు తిరుపతి, రాజేశ్, అక్తర్, శ్రీనివాస్, మహిపాల్, ఇమ్రాన్, గోపాల్, బాబాయ్‌లను ఎస్పీ అభినందించారు.


మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

పెద్దపల్లి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రంగాపూర్ శివారు లో శుక్రవారం మంథని వైపు వెళ్తున్న బోలె రో వాహనాన్ని ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంథని ప్రాంతం నుంచి పెద్దపల్లికి మంగపేటకు చెందిన రాజ్ కుమార్(20), అప్పన్నపేటకు చెందిన అభి లాష్(18) ఇద్దరు ద్విచక్రవా హనంపై పెద్దపల్లికి వస్తున్న తరుణంలో మంథని వైపు వెళ్తున్న బోలెరో వాహనానికి ఢీకొన డంతో రాజ్‌కుమార్ అక్కడికక్కడే మృ తి చెందాడు. మరో యువకుడు అభిలాష్‌కు పెద్దపల్లి ఆసుపత్రికి తరలించేలోపే మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. సంఘటనపై ఫిర్యాదు రాలేదని బసంత్‌నగర్ ఎస్ ఆర్.స్వామి తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

వీణవంక, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): చల్లూరు గ్రామ శివారులోని సబ్ స్టేషన్ స మీపంలో పేకాట ఆడుతున్నారన్న సమా చారం మేరకు శుక్రవారం దాడి చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఏడుగురిను అదుపులోకి తీసుకున్నామని, రూ. 15,600 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పేకాట ఆడితే చర్యలు ఉంటాయని తెలిపారు.

కోల్ ట్రాన్స్‌పోర్ట్‌లో గోల్‌మాల్

రూ.10కోట్ల అవినీతికి తెరలేపిన కాంట్రాక్టర్


రాఘవాపూర్ రైల్వే సైడింగ్‌లో ఉన్న బొగ్గు కుప్పలు

గోదావరిఖని, జనవరి 10 (ఆంధ్ర జ్యోతి): సింగరేణి నుంచి ఎన్‌టీపీసీకి బొగ్గు రవాణా చేసే ఓ కాంట్రాక్టర్ బొగ్గును కల్తీ చేసి రూ.10కోట్ల మేర అక్రమానికి పాల్పడిన సంఘటన ఆల స్యంగా వెలుగుచూసింది. ఎన్‌టీపీసీకి పెద్ద నిఘా నేత్రాలు, పకడ్బందీ క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థలున్నా అన్నింటి కళ్లుగప్పి కేవలం రెండు మాసాల్లోనే రూ.10 కోట్లు దిగమింగాలని చూసిన కాంట్రాక్టర్ అవినీతిని ఎన్‌టీపీసీ పసి గట్టింది. ఇందుకు సంబంధించిన వివ రాలు ఇలా ఉన్నాయి... ఎన్‌టీపీసీ కర్ణాటకలోని కుడిగి విద్యుత్ సంస్థ అవసరాల కోసం సింగరేణి నుంచి నా లుగు మాసాల క్రితం బొగ్గు కొనుగోలు చేసింది. సింగరేణి ఈ బొగ్గును జీడీకే 5ఓసీపీ, జీడీకే 11ఇంక్లైన్ నుంచి సరఫరాకు కేటాయించింది. సింగరేణి నుంచి జీ10, జీ11 గ్రేడ్ బొగ్గును కుడిగి ప్రాజెక్టుకు ఎన్‌టీపీసీ తీసుకెళ్లాల్సి ఉంది. ఈ బొగ్గు రవాణా కోసం ఎన్‌టీపీసీ నాలుగు మాసాల క్రితం ట్రాన్స్ పోర్టు టెండర్ పిలిచింది. మహారాష్ట్రకు చెందిన ఒక కోల్ ట్రాన్స్‌పోర్టర్ ఈ టెండర్ దక్కించు కున్నాడు. 4లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయాల్సి ఉంది. బొగ్గు కేటాయించిన గనుల నుంచి రామగుండం సమీపంలోని రాఘవా పూర్ రైల్వే సైడింగ్ వరకు లారీల ద్వారా అక్కడి నుంచి రైలు మార్గం ద్వారా కుడిగికి కాంట్రాక్టర్ బొగ్గు

● రవాణా నిలిపివేసిన ఎన్‌టీపీసీ

పంపించాడు. లారీల ద్వారా రాఘవాపూర్ రైల్వే సైడింగ్ సమీపంలో బొగ్గును పోగు చేసుకుని అక్కడి నుంచి ట్రైన్‌లో పంపిస్తారు. ఇక్కడే కాంట్రాక్టర్ తన అవినీతికి తెరలేపాడు. సింగరేణి నుంచి వెళ్లిన జీ10, జీ11 బొగ్గులో కోల్ యాష్, కోల్ బతాని కలిపి ఎన్‌టీపీసీకి బొగ్గు రవాణా చేశాడు. ఇప్పటి వరకు 2లక్షల టన్నుల బొగ్గు సదరు కాంట్రాక్టర్ కర్ణాటక ఎన్‌టీపీసీ ప్లాంట్‌కు పంపించాడు. కుడిగి ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో ఏర్పడిన మార్పులను పరిశీలించిన ఎన్‌టీపీసీ క్వాలిటీ అధికారులు బొగ్గు కల్తీని గుర్తించారు. ఈ కాంట్రాక్టర్ ద్వారా సరఫరా అయ్యే బొగ్గును నెల రోజుల క్రితం నిలిపివేశారు. దీంతో ఈ బాగోతం వెలుగు చూసింది.

సింగరేణి జైపూర్ విద్యుత్ ప్లాంట్‌లో విద్యుత్ తయారీకి బొగ్గును వాడిన తరువాత బొగ్గు కొంత బూడిద రూపంలో కొంత బతానీ సైజులో మిగిలిన బయటకు వస్తుంది. ఈ బొగ్గును కూడా సింగరేణి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అమ్ముతుంది. ఈ బొగ్గు రూ.600లకు టన్ను చొప్పున గోదావరిఖనికి చెందిన ఒక కాంట్రాక్టర్ టెండర్ తీసుకుని అమ్ముతున్నాడు. రూ.600లకు టన్ను చొప్పున దొరికే ఈ కోల్ బతానిని కాంట్రాక్టర్ ఎన్‌టీపీసీకి బొగ్గు రవాణా చేసే బొగ్గులో కలిపి కర్ణాటకకు సరఫరా చేస్తున్నాడు. సింగ రేణి నుంచి కొనుగోలు చేసే బొగ్గు ధర టన్నుకు రూ.3వేలు ఉంటుంది. కానీ రూ.600లకే దొరికే ఈ కోల్ బతానిని అందులో కలిపి పంపిస్తున్నాడు. అంటే టన్నుకు రూ.2400 అక్రమంగా సంపాదించేందుకు కోల్ ట్రాన్స్‌పోర్టర్ తెరలేపాడు. ఇప్పటికి సరఫరా అయిన 2లక్షల టన్నులో సుమారు 40వేల టన్నులు నాసిరకం బొగ్గును కలిపి రవాణా చేసినట్టు తెలుస్తున్నది. బొగ్గు కల్తీ చేసి ఎన్‌టీపీసీకి పంపించడమే కాకుండా ఎన్‌టీపీసీ కోసం సింగరేణి నుంచి తెచ్చిన మేలు రకం బొగ్గును రాఘవాపూర్ నుంచే లారీల ద్వారా ప్రైవేట్‌గా అమ్ముకొని కూడా కాంట్రాక్టర్ సొమ్ము చేసుకునట్టు తెలుస్తున్నది. ఇదే రాఘవాపూర్ రైల్వే సైడింగ్ సమీపంలో ఒక ప్రైవేట్ బొగ్గు మాఫియా వేల టన్నుల నకిలీ బొగ్గును, బొగ్గు డస్టును, బొగ్గు బతానీని కుప్పలుగా పోసి అమ్ముతూ ఉంటుంది. ఈ మాఫియా నుంచి కూడా సదరు కోల్ ట్రాన్స్‌పోర్టర్ వేల టన్నుల బొగ్గును కొనుగోలు చేసినట్టు తెలిసింది.

● కోల్ వ్యాగన్ల క్లీనింగ్ కోసం టెండర్లు

రామగుండం రైల్వే స్టేషన్‌లో కోల్ వ్యాగన్ల క్లీనింగ్ కోసం టెండర్లు పిలుస్తారు. గతంలో రూ.కోటికి ఉన్న టెండర్ ఇప్పుడు రూ.2 కోట్లకు పెంచి ఒక కాంట్రాక్టర్ తీసుకున్నాడు. రైల్వే వ్యాగన్లు శుభ్రం చేస్తున్నప్పుడు టన్నుల కొద్దీ బొగ్గు మిగులుతుంది. ఆ బొగ్గును పోగుచేసి అమ్ముకుంటున్న కాంట్రాక్టర్ కూడా ఈ బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు వేల టన్నుల బొగ్గును సరఫరా చేసినట్టు సమాచారం. వ్యాగన్లను క్లీన్ చేసే కాంట్రాక్టు తీసు కున్న కాంట్రాక్టర్ కూడా రైల్వే అధికారులు, సిబ్బం దిని మేనేజ్ చేసుకుని బొగ్గు సరఫరా ట్రైన్లను కొంత సేపు నిలుపుకుని టన్నుల కొద్ది బొగ్గును క్లీనింగ్ డస్ట్‌లో కలుపు కుని అమ్ముకుంటున్నట్టు పరిశీలనలో తేలినట్టు సమాచారం.

● కాంట్రాక్టర్‌పై చర్యలకు సిద్ధం

సింగరేణి ప్రాంతంలోని రాఘవాపూర్, రెబ్బెన, రేచిని, మంద మర్రి, బెల్లంపల్లి రైల్వే సైడింగ్‌ల్లో ఈ అక్రమ బొగ్గు దందా యథేచ్ఛగా కొనసాగుతున్నది. బొగ్గు రవాణాలో జరిగిన కల్తీపై ఎన్‌టీపీసీ యాజమాన్యం కాంట్రాక్టర్‌పై చర్యల కు సిద్ధమైంది. రాఘవాపూర్ రైల్వే సైడింగ్ నుంచి వచ్చిన బొగ్గులో కల్తీ జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని ఎన్‌టీపీసీ అధికారవర్గాలు తెలియ జేశాయి. దీనిపై పూర్తిస్థాయి విచా రణ జరిపి చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఇక్కడి నుంచి సరఫరా అయ్యే బొగ్గు నిలిపివేయడంతో కుడిగి ఎన్‌టీపీసీ ప్రాజెక్టుకు అంతర్జాతీయ మార్కెట్ నుంచి బొగ్గు కొనుగోలు చేస్తున్నట్టు ఎన్‌టీపీసీ వర్గాలు తెలిపాయి. సింగరేణి యాజమాన్యం కూడా తమ మార్కెట్‌ను కాపాడుకునేందుకు బొగ్గు కల్తీపై దృష్టి సారించాల్సి ఉంది. సింగరేణి ప్రాంతంలోని రైల్వే సైడింగ్‌ల వద్ద కూడా సంస్థ ఎస్అండ్‌పీసీ, విజిలెన్స్ విభాగాలు బొగ్గు నాణ్యతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.




హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్ పోటీలో ముగ్గులు వేస్తున్న మహిళలు



పోటీలో పాల్గొన్న మహిళలతో సినీనటి వైష్ణవీ చైతన్య

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ రాష్ట్ర స్థాయి ముత్యాల ముగ్గుల పోటీ ఫైనల్స్



ముగ్గు వేస్తున్న సినీ నటి వైష్ణవీ చైతన్య

ముత్యాల ముగ్గులు నేలమ్మను పలకరించాయి. చుక్కలతో వేసిన రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు.. చెరుకుగడలు.. పిండి వంటల అలంకరణలతో సంక్రాంతి శోభను ముందే తెచ్చాయి. ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫైనల్స్ పోటీలు హైదరాబాద్‌లోని సనత్‌నగర్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ గ్రౌండ్‌లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా శుక్రవారం జరిగాయి. విజేతలకు ముఖ్య అతిథులు సినీనటి వైష్ణవీచైతన్య, సినీనటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్ బహుమతులను అందజేశారు.





పోటీలో రంగవల్లులు వేస్తున్న మహిళలు



ముగ్గు వేస్తున్న మహిళ



బహుమతుల ప్రదానోత్సవంలో మాట్లాడుతున్న సినీ నటుడు వడ్లమాని సాయి శ్రీనివాస్, చిత్రంలో న్యాయ నిర్ణేతలు పి. రజని, డాక్టర్ పి. శ్రీలక్ష్మి, నటి వైష్ణవీ చైతన్య, సంతూర్ హైదరాబాద్ ఏరియా మేనేజర్ సంజీవ్ మోదీ, ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ ఇన్‌చార్జి కృష్ణప్రసాద్

ఎన్‌సీఆర్‌సీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్మాసు ప్రభాకర్



నియామక పత్రాన్ని అందుకుంటున్న ప్రభాకర్

మంథని, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంథనికి చెందిన నల్మాసు ప్రభాకర్ ఎన్నిక హైదరాబాద్‌లోని కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్‌రావు నుంచి నియామకపు పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య వర్గాల వద్ద వినియోగదారులు నష్టపోకుండా చూస్తామన్నారు. తమ సంస్థ ద్వారా అధికారుల దృష్టికి వినియోగదారుల సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. వారికి న్యాయం జరిగేలా పోరాడుతామన్నారు.


మారం తిరుపతికి డాక్టరేట్

పెద్దపల్లి కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని జూలపల్లి మండలానికి చెందిన మారం తిరుపతి యాదవ్‌కు అమెరికా దేశానికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. రాష్ట్రంలో గొర్రెల కాపరుల స్థితిగతులు, ఆర్థిక ఎదుగుదల, మాంస ఉత్పత్తిలో నూతన పద్ధతులపై 12 ఏళ్లుగా పరిశోధన, అధ్యయనం చేస్తున్న క్రమంలో డాక్టరేట్‌ను శుక్రవారం అందజేశారు. తమిళనాడు రాష్ట్ర రాజధాని మద్రాస్ నగరంలో రాజ అన్నమలై మంద్రంలో యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పి మాన్యువల్, వైస్‌చాన్స్‌లర్ రిటైర్డ్ తమిళనాడు హైకోర్టు జడ్జి డాక్టర్ కె. వెంకటేష్‌ల చేతుల మీదుగా తిరుపతికి అందించారు.



రేపు అక్షర యోధుడు అలిశెట్టి జయంతి, వర్ధంతి

కరీంనగర్ కల్చరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాకు చెందిన అభ్యుదయ, యువ కవి అలిశెట్టి ప్రభాకర్. పేదరికంలో పుట్టి, పేదల తరపున కవిత్వాన్ని రాసిన ప్రజాకవి. ప్రశ్నించే తత్వం ఎజెండాగా పలు సామాజిక అంశాలపై స్పందిస్తూ అద్భుత, ఆలోచనా పూరిత కవిత్వాన్ని పండించి ఆలోచింపజేశారు. జగిత్యాలలో జనవరి 12, 1956లో జన్మించిన ఆయన క్షయ వ్యాధితో బాధపడుతూ 1993 జనవరి 12న మృతి చెందారు. జయంతి, వర్ధంతి ఒకే రోజు కావడం యాదృచ్ఛికం. తొలుత ఆర్టిస్ట్‌గా కళా ప్రస్థానం ప్రారంభించి, అనంతరం కవిత్వ రంగంలో ప్రవేశించారు. జగిత్యాల, కరీంనగర్ లలో స్టూడియో నడుపుతూ కారణాంతర పరిస్థితుల వల్ల తన మకాంను హైదరాబాద్‌కు మార్చి చిత్రలేఖ స్టూడియో ప్రారంభించి కవిగా ఎదిగి పోయా రు. సంపాదన కోసం చూడకుండా, ఓ దశలో ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయ కుండా నిస్వార్థంగా చివరి శ్వాస వరకు అక్షర ప్రయాణం కొనసాగించారు. 1978లో ఎర్ర పావురాలు, 1979లో మంటల జెండాలు, 1981లో చురకలు, 1985లో రక్త లేఖ, 1989లో ఎన్నికల ఎండమావి, 1990లో సంక్షోభగీతం, 1992లో సిటీలైఫ్ కవితా సంకలనాలను వెలువరించారు.



- రేపు డాక్టర్ బెల్లి యాదయ్యకు అలిశెట్టి రాష్ట్రస్థాయి పురస్కారం

గత కొన్నేళ్లుగా తెలంగాణరచయితల వేదిక ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణరావు శాశ్వత పురస్కార ప్రదాతగా అందించే అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాన్ని 2025 సంవత్సరానికి ఆదివారం ఉదయం 10 గంటలకు ఫిలింభవన్‌లో నల్లగొండ జిల్లా కవి డాక్టర్ బెల్లి యాదయ్యకు అందజేయనున్నారు.

సాకులు చెప్పి తప్పించుకుంటే చర్యలు తప్పవు

- రైల్వే సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): రైల్వేలైన్, ఆర్‌ఓబీల నిర్మాణంలో సాకులు చెప్పి తప్పించు కుంటూ జాప్యం చేస్తే చర్యలు తప్పవని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో రైల్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఓబిల నిర్మాణంతో జాప్యంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణం మార్చిలోపు పూర్తి చేయకుంటే చర్యలు తప్పవన్నారు. తీగలగుట్టపల్లి ఆర్‌ఓబీ అడ్డంకులన్ని వెంటనే పరిష్కరించాలన్నారు. ఇకపై ప్రతి నెలా రైల్వే ప్రాజెక్టులపై సమీక్షిస్తామని, జాప్యం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. నిర్దిష్ట గడువులోగా ఆయా ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జమ్మికుంట ఉప్పల్ ఆర్‌ఓబీ నిర్మాణ పనుల్లో ఏళ్ల తరబడి జాప్యం చేస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తీగల గుట్టపల్లి ఆర్‌ఓబీ పనుల జాప్యంపై ఫిర్యాదులు వస్తునే ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భూసేకరణ, ఎలక్ట్రికల్, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు మంజూరు కావడం లేదని అధికారులు బదులివ్వడంతో ఇవన్నీ ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయా వెంటనే పరిష్కరించాలన్నారు. తీగలగుట్టపల్లి ఆర్‌ఓబీ నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కరీంనగర్ రైల్వేస్టేషన్ పనులు 80 శాతం పూర్తయినట్లు తెలుసుకుని అభినందిం చారు. కరీంనగర్- హసన్‌పర్తి రైల్వేపై ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ఆరా తీశారు. గ్రానైట్ రవాణా అంతా ప్రస్తుతం పెద్దపల్లి మీదుగా పోర్టుకు వెళ్తాయని, కరీంనగర్ హసన్‌పర్తి రైల్వేలైన్ నిర్మాణం పూర్తయితే దూర భారం తగ్గుతుందన్నారు. కరీంనగర్ నుంచి రైస్ ఎగుమతి కూడా లైన్ ద్వారా తీసుకెళ్ల వచ్చన్నారు. తిరుపతి వెళ్లే లైన్‌ను కరీంనగర్ హసన్‌పర్తి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు సమయం ఆదా అవుతుందన్నారు. త్వరలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వేలైన్ నిర్మాణంపై ప్రకటన చేస్తారన్నారు.

ఓసీపీ బ్లాస్టింగ్‌లపై విఠల్‌నగర్‌వాసుల ఆగ్రహం



ఓసీపీ-5కి వెళుతున్న కాలనీవాసులు, కార్పొరేటర్

కోల్‌సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఓసీపీ-5లో మోతాదుకు మించి బ్లాస్టింగ్‌లు చేయడం వల్ల తమ ఇండ్లకు పగుళ్ల వస్తున్నాయని, దుమ్ముతో వ్యాధులు వస్తున్నాయంటూ కార్పొరేటర్ బొడ్డు రజిత ఆధ్వర్యంలో కాలనీవాసులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఓసీపీ-5 సైట్ ఆఫీస్‌కు వెళ్లేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. పీవో రావాలంటూ స్థానికులు బైఠాయించారు. ప్రాజెక్టు అధికారి స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా మోతాదుకు మించిన బ్లాస్టింగ్‌లు తగ్గించాలని, బొగ్గు ఓవర్ లోడ్‌తో వెళ్లడం వల్ల దుమ్ముధూళి వస్తుందని, గ్రీన్ క్లాత్ కట్టించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని పీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రవీందర్, బొబ్బిలి సతీష్, తోడేటి శంకర్‌గౌడ్, బాబు, శ్రావణ్, పవన్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ధర్నా

మంథని, జనవరి 10(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్సడ్ వేతనం ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.50లక్షలు, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, వీటిపై మంత్రి శ్రీధర్‌బాబు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు బూడిద గణేష్, అమృత, విజయ, స్వప్న, సునీత, కళ్యాణి, మల్లేశ్వరి, రమలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

అయ్యప్ప భక్తులకు నాందేడ్ నుంచి ప్రత్యేక రైలు

కరీంనగర్ రూరల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దీక్ష ముగించుకుని శబరిమలై వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైలును నడుపుతోంది. శుక్రవారం నాందేడ్ నుంచి కరీంనగర్ మీదుగా కొల్లం వరకు ప్రత్యేక రైలు రాగా కరీంనగర్ రైల్వేస్టేషన్‌లో అయ్యప్ప మాలదారులు భారి సంఖ్యలో ప్రయాణించారు. ఈ రైలు నాందేడ్‌లో శుక్రవారం ఉదయం 5.30 నిమిషాలకు బయలు దేరగా, 12గంటలకు కరీంనగర్‌కు చేరుకుంది. రైలు కొల్లంకు శనివారం రాత్రి 7గంటలకు చేరుకుటుందని రైల్వే అధికారులు తెలిపారు. తిరిగి మళ్లీ కొల్లం నుంచి సోమవారం ఉదయం 2.30 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం 8.40నిమిషాలకు కరీంనగర్‌కు చేరుకుంటుంది. నాందేడ్‌కు మధ్యాహ్నం 3.30 నిమిషాలకు చేరుకుం టుందని తెలిపారు. అయ్యప్ప మాలదారుల కోసం ఈనెల 5న, 10వ తేదీన రెండుసార్లు ప్రత్యేక రైలును నడిపించింది.



కరీంనగర్‌లో నాందేడ్ నుంచి వచ్చిన ప్రత్యేక రైలు

భర్తపై అదనపు కట్నం కేసు

చందుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : అదనపు కట్నం కోసం భార్యను వేధించిన సంఘటనలో భర్తపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై అంజయ్య శుక్రవారం తెలిపారు. మండలంలోని నర్సింగాపూర్‌కు చెందిన మెరుపుల మధులత అలియాస్ నిఖిత వివాహం మర్రిగడ్డకు చెందిన మెరు పుల వెంకటేష్ తో 2011లో జరిగింది. వివాహ సమయంలో రూ.2లక్షలు, రెండు తులాల బంగారంతోపాటు ఇతర లాంఛ నాలు ఇచ్చా రు. రెండేళ్ల నుంచి అదనంగా మరో లక్ష రూపాయల కట్నం తీసుకురా వాలని వేధిం పులు మొదలుపెట్టాడు. ఈ నెల 8న ఇంట్లో నుండి వెళ్లగొట్టాడు. మధులత ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

మూడు లక్షల మొక్కలు పెంచేందుకు చర్యలు..

- రమేష్‌బాబు, పెద్దపల్లి ఏపీవో



ఆంధ్రజ్యోతి : పెద్దపల్లి మండలంలో ఎన్ని జాబ్ కార్డులు ఉన్నాయి ?

ఏపీవో : మండలంలోని 30 గ్రామాల్లో 14,567 జాబ్ కార్డులు ఉన్నాయి. అందులో కూలీలసంఖ్య మొత్తం 31,242 కూలీలు ఉన్నారు. కాని పనికి వచ్చే 7787కార్డులు, అందులో 11466మంది కూలీలు మాత్రమే హజరు అవుతున్నారు.

ఆంధ్రజ్యోతి : 2024-25 సంత్సరంలో ఎంత మంది కూలీలకు పని కల్పించారు?

ఏపీవో : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2,78,808 మంది కూలీలకు ఉపాధి కల్పించాం. మొత్తం 6కోట్ల 37లక్షలు ఖర్చు చేశాం.

ఆంధ్రజ్యోతి : మండలంలో ఎన్ని నర్సరీలు ఉన్నాయి ?

ఏపీవో : మండలంలోని 30 గ్రామాల్లో 30నర్సరీలు ఉన్నాయి. అన్ని గ్రామాల్లో కలిపి 3 లక్షల మొక్కల పెంచేందుకు చర్యలు చేపడుతున్నాం. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.

- పెద్దపల్లి రూరల్ (ఆంధ్రజ్యోతి)

న్యూస్ బాక్స్

మడకలో ఉచిత వైద్య శిబిరం

ఓదెల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మడకలో శుక్రవారం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 115 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అలాగే 220 గ్రామస్థులు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. హెచ్‌ఎం అశోక్‌రెడ్డి, నోముల ఇంద్రారెడ్డి, శివకుమార్, ప్రసాద్, నోముల రవిందర్‌రెడ్డి, గోషిక స్వామి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

ఓదెల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొలనూర్‌కు చెందిన కారెంగుల శ్రీనివాస్ బిజేపి మండల అధ్యక్షులుగా శుక్రవారం రెండోసారి ఎన్నికయ్యారు. మల్లిఖార్జునస్వామి ఆలయంలో శ్రీనివాస్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు కలిసి పూజలు నిర్వహించారు.

ఆర్థిక సాయం

కోల్‌సిటీటౌన్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి గురై అత్యవసర పరిస్థితుల్లో మంచిర్యాల్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోదావరిఖనికి చెందిన పాంచాల నరేష్‌కు వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసింది. శుక్రవారం చికిత్స పొందుతున్న నరేష్‌ను పరామర్శించి వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ళ హరీష్‌రెడ్డి తక్షణ వైద్య ఖర్చుల కోసం పదివేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేశారు. వృత్తిరీత్యా డిటీపి ఆపరేటర్‌గా పనిచేస్తూ తల్లిని పోషించుకుంటున్నాడని, చికిత్స కోసం కూడా ఇబ్బందిపడుతున్న విషయం తెలియడంతో ఆర్థిక సహాయం అందశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ రామగుండం నియోజకవర్గ బాధ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దొంగతుర్తిని మండలంగా ఏర్పాటు చేయాలి

ధర్మారం జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దొంగతుర్తిని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని రచ్చపల్లి, రామయ్యపల్లి, చింతలపల్లి, గురుపల్లి, పైడిచింతలపల్లి ఖానంపల్లి, నర్సింహులపల్లి, బొట్లవనపర్తి, ఖిలావనపర్తి గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఇదే విషయమై ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మండల ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్, కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు


కాసులపల్లిలో విద్యార్థుల భోగి మంటలు


సుల్తానాబాద్‌లో నేహా స్కూల్‌లో..


ధర్మారం సాయిమణికంఠ పాఠశాలలో సంబరాలు

పెద్దపల్లి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలోని ట్రినిటీ బిఈడి, డీఈడి కళాశాల విద్యార్థుల ముగ్గుల పోటీల కార్యక్రమానికి పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముగ్గులు వేసిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా భోగిమంటల కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ రజని, బుర్ర తిరుపతి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నీతారెడ్డి, కాసులపల్లి పాఠశాల ఇన్చార్జి భూదేవి కళాశాల అధ్యాపకులు దిలీప్ శర్మ, మధుకర్, రమేష్, తిరుపతి, సుజాత, అనురాధ, జ్యోతి, సునీత, శారద, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

● సుల్తానాబాద్ (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణంలోని నేహా స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి భోగి పండుగ వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ స్వప్న ఆధ్వర్యంలో స్కూల్‌లో గ్రామీణప్రాంత సెట్టింగ్ వేయించారు. ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు, పాల్గొన్నవారికి బహుమతులు అందజేశారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ధర్మారం (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు పాఠశాలల్లో సంక్రాంతి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిమణికంఠ మాడ్రన్ హైస్కూల్ ఎండి జైన రమాదేవి, కరస్పాండెంట్ జైన సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. తెలిపారు. రచ్చపల్లి, చామనపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ముందస్తు వేడుకలను ప్రాధానోపాధ్యాయులు వంశీ మోహనచార్యులు, జాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. భోగి మంటలు పెట్టి కొత్త కుండలో పాలు పొంగించి వేడుకలు నిర్వహించారు.

● జూలపల్లి (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దాపూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి పర్వదిన వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు కలిసి సంతోషంగా నిర్వహించుకున్నారు. విద్యార్థి హరిదాసు వేషధారణతో ప్రత్యేక ఆకర్శణగా నిలిచి, సంకీర్తనలు ఆలపిస్తూ పలువురిని ఆకట్టుకున్నాడు. పాఠశాల ఆవరణలో భోగిమంటలను ఏర్పాటుచేసి ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకున్నారు. ప్రిన్స్‌పాల్ ఎండి షాదుల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● కమాన్‌పూర్ (ఆంధ్రజ్యోతి) : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని రొంపికుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్‌ఎం సత్యనారాయణ బహుమతులను ప్రదానం చేశారు.

● రామగిరి (ఆంధ్రజ్యోతి): మండలంలోని సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేసిన ముగ్గులు చూపరుల విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ అబ్బుకేశవరెడ్డి దంపతులు బొడబొడకాయలు పోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి రాము, అధ్యాపకులు రవీందర్, కృష్ణమూర్తి, సత్యనారయణ, ఇందిరా, రజిత, అనిషా, జ్యోతి, కోమలత, తదితరులు పాల్గొన్నారు.

● అంతర్గాం (ఆంధ్రజ్యోతి) : రామగుండం పట్టణంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి గాలి పటాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు ఇసుక రీచ్‌లు

సుల్తానాబాద్, జనవరి 10: (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు ఇసుక రీచులను ప్రజల అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసినట్లు సుల్తానాబాద్ తహసీల్దార్ మదుసూధన్ రెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుబ్బారెడ్డిలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి, ఏలిగేడు తదితర సమీప మండలాల ప్రజల అవసరాల కోసం పెద్దపల్లి నియోజకవర్గంలో సుల్తానాబాద్ మండలంలోని మానేరు పరివాహక ప్రాంత గ్రామాలైన గట్టేపల్లి, నీరుకుల్లలో ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తుందన్నారు. ఎలాంటి రుసుం ప్రభుత్వానికి చెల్లించనవసరం లేదన్నారు. స్వంత ట్రాక్టర్లు కలిగిన వారు తమ ఇంటి నిర్మాణ పనుల అవసరాల కోసం నేరుగా రీచ్‌ల వద్దకు వెళ్లి ఇసుకను తెచ్చుకోవచ్చని వివరించారు. అయితే ట్రాక్టర్ల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన కిరాయిలకు ఇసుకను పొందవచ్చన్నారు. ఒక్క రూపాయి అదనంగా తీసున్నా చర్యలుంటాయని అన్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

నిర్ణీత వేళల్లో సరఫరా చేయాలి

ముత్తారం (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఇసుక రవాణాను నిర్ణీత వేళల్లో సరఫరా చేయాలని తహసీల్దార్ సుమన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ట్రాక్టర్ యజమానులతో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇసుక రీచ్‌ల నుండి 16వ తేదీ నుండి ఉదయం 8 గంటలకు మొదలుకొని సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే స్థానిక అవసరాల మేరకు ఇసుక సరఫరా చేయాలని తహసీల్దార్ సుమన్ సూచించారు. ఈ సమావేశంలో ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

పాడి పశువులతో రైతులకు అదనపు ఆదాయం...

సుల్తానాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయంతోపాటు పాడి పశువులను పెంచాలని తద్వారా అదనపు ఆదాయాన్ని పొందాలని సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు అన్నారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సుద్దాలలో ఏర్పాటుచేసిన పశువైద్య శిబిరాన్ని ప్రకాష్‌రావు శుక్రవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన నూట యాభై మంది రైతులు తమ పశువులకు ఉచితంగా పరీక్షలు చికిత్సలు చేయించున్నారు. రైతులు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు మాట్లాడుతూ రైతులు పాడి పశువుల ద్వారా అధికంగా పాల దిగుబడి సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సుద్దాల డెయిరీ చైర్మన్ మినుపాల సుదాకర్‌రావు, మార్కెట్ సెక్రెటరీ మనోహర్, పశువైద్యాధికారి రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు శంకర్‌గౌడ్ రాజీనామా

గోదావరిఖని, జనవరి 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమ నేత తోడేటి శంకర్ గౌడ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి తెలంగాణా రక్షణ సమితి(టీఆర్ఎస్) డెమోక్రసీ పార్టీలో చేరారు. ఈ మేరకు శంకర్ గౌడ్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జిగా నియమిస్తూ టీఆర్ఎస్(డీ) వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యానారాయణ తెలిపారు.

ట్రాన్స్‌కో ఏడీఈగా వెంకటేశ్వర్లు

కోల్‌సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ట్రాన్స్‌కో ఏడీఈగా కే వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్‌శాఖలో ఈ ప్రాంతంలో అనుబంధం ఉన్న వెంకటేశ్వర్లుకు గోదావరిఖనిలో పోస్టింగ్ ఇవ్వడంతో స్థానికులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పాలకుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రతి వాహనదారుడు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని పెద్దపల్లి సీఐ కె ప్రవీణ్ కుమార్, బసంత్ నగర్ ఎస్ఐ ఆర్ స్వామి అన్నారు. శుక్రవారం వారు కన్నాల టోల్ ప్లాజా వద్ద సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధపలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను తమ వెంట తప్పకుండా ఉంచుకోవాలని తెలిపారు.అనంతరం దర్మారం అడ్డరోడ్డుపై అక్కడక్కడ ఉన్న గుంతలను పూడ్చి వేయించారు.

ముగిసిన క్రీడాపోటీలు

ఓదెల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనగర్తిలో నిర్వహిస్తున్న మూడు మండలాల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. బహుమతుల ప్రదానోత్సవంలో క్రీడాకారులను ఉద్దేశించి పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడారు. మండలంలోని కనగర్తి దాసరి పద్మ హనమ్మయ్య జిల్లాపరిషత్ పాఠశాలలో నెహ్రూ యువకేంద్రం, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓదెల, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ క్రీడల టోర్నీలో వాలీబాల్‌లో కొలనూర్, కబడ్డీలో శానగొండ జట్లు విజేతలుగా నిలిచాయి. షటిల్, రన్నింగ్, షాట్ పుట్, విజేతలకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. పీడీ విష్ణు, నెహ్రూయువ కేంద్ర సభ్యులు మహేష్, ఇర్ఫాన్‌ఉన్నారు.

పాండవుల గుట్టను కాపాడండి

కాల్వశ్రీరాంపూర్, జనవరి 10: (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సర్వే నంబర్ 597లోగల పాండవుల గుట్ట ఇప్పటికే వందల ఎకరాలు కబ్జాకు గురయిందని, గుట్టను కబ్జా చేయడంతో పాటు గుట్ట మట్టిని కూడా ఆక్రమంగా అమ్ముకుంటున్నారని గుట్టను కాపాడాలని శుక్రవారం తహసిల్దార్ ఎండి వకీల్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. పాండవుల గుట్టను కబ్జాల నుంచి కాపాడాలని వారు వినతిపత్రంలో కోరారు. గ్రామస్తులు మాదాసు చందర్, చంద్రశేఖర్ ,రాజనర్సు, కిరణ్, రాజేందర్ కుమార్ ఉన్నారు.

ప్రభుత్వ భూమిని ఇప్పించండి

ఓదెల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం శివారులోని 270 సర్వే నెంబర్‌లో ఉన్న అక్రమిత ప్రభుత్వ భూమిని ఇప్పించాలని శుక్రవారం అయ్యప్ప భక్తులు తహసీల్దార్ యాకయ్యకు వినతిపత్రం అందించారు. అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం ఓదెలలోని సర్వే నెంబర్ 270లో గల భూమిని కొందరు అక్రమించుకోని కబ్జా చేశారని పేర్కోన్నారు. గతంలో పాత వ్యవసాయ శాఖ కార్యాలయం సమీపంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం భూమిని కేటాయించారని, అనంతరం ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అక్రమంగా కొందరు వ్యవసాయ దారుల ఆదీనంలో ఉన్న భూమిని అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం కేటాయించాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పచ్చిమట్ల శ్రీనివాస్, గాండ్ల రమేష్, బండారి కుమార్, మహదేవుని భూమయ్య, నర్సింగం, గోశెట్టి రాజేశం, మల్లయ్య, రాజమల్లు, అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

పాలకుర్తి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని బసంత్ నగర్ ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ హిందీ భాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు అంశాలపై ఉపన్యసించారు. పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ హిందీ భాష ప్రాముఖ్యతను వివరిస్తూ చక్కటి సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,హిందీ ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయనీలు శిరిమతి,అన్నమ్మస్వరూప భాష ఉపయోగంపై అమూల్యమైన సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

పాలకుర్తి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని ఈసాల తక్కళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న కొడారి అశోక్ అనే యువకుడు తాను నాడు చదువుకున్న పాఠశాలలోని 9,10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం పెన్నులు, పరీక్ష ప్యాడ్లు,బుక్స్‌సర్టిఫికెట్ ఫైల్స్ బ్యాగులను అందజేశాడు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఈర్ల శోభారాణి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు జీవన్ రాజ్, పొన్నం శివ గౌడ్, వొడ్నాల కిషన్ తదితరలు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ ఆటోల ర్యాలీ

జ్యోతినగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎన్టీపీసీలో ఆటో ర్యాలీ నిర్వహించారు. రామగుండం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో టీటీఎస్ సచ్‌దేవ పాఠశాల నుంచి మేడిపల్లి సెంటరు వరకు ఆటోడ్రైవర్లు తమ ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలు, రోడ్ సేఫ్టీపై అవగాహన ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని, ఆటో డ్రైవర్లు ఓవర్ లోడ్‌కు అవకాశమివ్వదన్నారు. ఈ సందర్భంగా రహదారి భద్రతకు సంబంధించి ఆటో డ్రైవర్లకు ఎంవీఐ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐతో పాటు సిబ్బంది, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

పంచాయతీల్లో వంద శాతం పన్నుల వసూలు


సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో వీర బుచ్చయ్య

సుల్తానాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలలో వంద శాతం పన్నులు వసూలు లక్ష్యంగా కార్యదర్శులు పని చేయాలని డీపీవో వీర బుచ్చయ్య అన్నారు. సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పలు మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీల పని తీరు, వివిధ అంశాల ప్రగతిని చర్చించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ముఖ్యంగా పంచాయతీల్లోని ఇంటిపన్నులు ఈనెల20లోగా వంద శాతం వసూలు చేయాలన్నారు. కార్యదర్శులు ఉదయం 9గంటలలోగా డీఎస్ఆర్ పూర్తి చేయాలని, టీఎస్ బీపాస్, ఉపాధిహామీ ఖాతాల బ్యాలెన్సుల బదిలీలు సక్రమంగా నిర్వహించాలన్నారు. నిరంతరం పారిశుధ్య పనులను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎంపీవోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

ఎలిగేడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి అన్నారు. మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లికి చెందిన కల్వల రవిందర్‌రెడ్డి ప్రభుత్వ రాయితీపై తనకున్న 5.12 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను శక్రవారం నాటించారు. ఈసందర్భంగా ఏవో ఉమాపతి మాట్లాడుతూ రైతులు ఆయిల్‌పామ్ పంటలను సాగు చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందవచ్చని, తద్వారా ఆర్థిక వృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో ఏఈఓ సురేష్, పీల్డు ఆపిసర్ అభిలాష్, హరిష్, రవిందర్‌రెడ్డి, అంజయ్య, సంజీవరెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


శ్రీపాదరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న శ్రీనుబాబు

రామగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : యువత క్రీడల్లో రాణించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శుక్రవారం సెంటినరీకాలనీ రాణి రుద్రమాదేవి క్రీడా ప్రాంగణంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపాదరావు స్మారకార్థం డివిజన్ స్థాయిలో నిర్వహించే క్రికెట్ పోటీలకు శ్రీనుబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాన్ని చేపట్టి కాంగ్రెస్ నాయకులు, నిర్వాహకులతో సంయుక్తంగా పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



మహిళా ఉద్యోగినిలకు డిసిగ్నేషన్ పోస్టుల కేటాయింపు


మహిళా ఉద్యోగులతో మాట్లాడుతున్న అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఆర్జీ-2 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్‌లకు డిసిగ్నేషన్ పోస్టులను కేటాయించేందుకు యాజమాన్యం ఓసీపీ-3 పీవో ఆఫీస్‌లో కౌన్సెలింగ్ నిర్వహించింది. జీఎం ఆఫీస్, ఓసీపీ-3 స్టోర్స్, సీహెచ్‌పీ, పీవో ఆఫీస్‌లలో పనిచేస్తున్న వారికి ఖాళీలను బట్టి సీనియారిటీ ప్రకారం డిసిగ్నేషన్ పోస్టులను కేటాయించారు. మహిళా ఉద్యోగినిలు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా శిక్షణ అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపించనున్నట్లు ఎస్వోటూ జీఎం రాముడు తెలిపారు. పనిలో నైపుణ్యత, నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీజీఎం ఐఈ మురళీకృష్ణ, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ప్రాజెక్టు వెల్ఫేర్ ఆఫీసర్లు రాజ, అజీజ్‌తో పాటు 40 మంది మహిళా ఉద్యోగులు హాజరయ్యారు.

గుండెపోటుతో కార్మికుడి మృతి

హాజరుపడిన ఐదు నిమిషాలకే అనంత లోకాలకు...

ప్రమాదంగా గుర్తించాలని కార్మిక సంఘాల డిమాండ్


గొల్లపల్లి నరేష్(ఫైల్)

గోదావరిఖని, జనవరి 10(ఆంధ్రజ్యోతి): హాజరుపడిన ఐదు నిమిషాలకే ఓ కార్మికుడు గుండెపోటుతో ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2ఇంక్లైన్‌లో మృతిచెందాడు. సమయానికి అందుబాటులో లేకపోవడంతో కార్మికుడు మృతిచెందాడంటూ కార్మిక సంఘాలు ఆందోళనకు దిగారు. ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2 ఇంక్లైన్‌లో కోల్ కట్టర్‌గా పని చేసే గొల్లపల్లి నరేష్(35) ఉదయం షిఫ్టు విధులకు హాజరయ్యారు. మ్యాన్ వేపై 7.15గంటలకు హాజరు పడిన నరేష్ తనకు చాతిలో నొప్పి వస్తుందంటూ కుప్ప కూలాడు. దీంతో అధికారులు గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ కోసం సమాచారం అందించారు. అంబులెన్స్ వచ్చే సరికే నరేష్ మృతిచెందాడు. అంబులెన్స్ రావడానికి 20 నిమిషాలు పట్టడం వల్లనే కార్మికుడు మృతిచెందాడని తోటి కార్మికులు, కార్మిక సంఘాలు ఆరోపించారు. నరేష్ మృతదేహాన్ని సింగరేణి ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, కార్మిక సంఘాల నాయకులు జనక్ ప్రసాద్, రియాజ్ అహ్మద్, యాదగిరి సత్తయ్య మృతదేహాన్ని పరిశీలించారు.

యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే గొల్లపల్లి నరేష్ మృతి చెందాడని కార్మికసంఘాల నాయకులు రియాజ్ అహ్మద్, యాదగిరి సత్తయ్య ఆరోపించారు. గతంలో గనిపై అంబులెన్స్‌తోపాటు వైద్య సిబ్బంది ఉండేవారని, ఇప్పుడు ఆ పరిస్థితిలేదని, యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ రక్షణపై లేదని వారు ఆరోపించారు. నరేష్ మృతిని గని ప్రమాదంగా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గనిపై అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

నీటి విధానంపై మంత్రి స్పష్టత ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట మధు

కమాన్‌పూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : రైతులు సాగు చేసే పంటలకు నీరు అందించే విధానంపై మంథని ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుండారం గ్రామంలోని రిజర్వాయర్‌ను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండారం రిజర్వాయర్‌లో ప్రస్తుతం 8 ఫీట్ల మేర మాత్రమే నీళ్ల ఉన్నాయని, రిజర్వాయర్‌లో 12 ఫీట్లు ఉంటే కింద ప్రాంతాలకు నీళ్ల విడుదల చేయడంతో పాటుగా, మత్స్య సంపదను కాపాడుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. జనవరి నెల ప్రారంభమై పదిరోజులు గడుస్తున్నా ఇప్పటివరకు శ్రీరామ్‌సాగర్ నుంచి నీళ్ల రాలేదని, అసలు నీళ్ల వస్తాయో రావో అనే సందేహంలో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈసారి వానాకాలంలో సైతం పంట దిగుబడి తగ్గిందని, ప్రభుత్వం ఇచ్చే బోనస్ ఫలితం కూడా లేదన్నారు. బోనస్ కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఎకరాకు నీళ్ల అందించామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందే పరిస్థితి లేదన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ శంకర్, యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్‌యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, రామగిరి మండలాధ్యక్షుడు శంకేష్ రవీందర్, నాయకులు పోలు దాసి సాయికుమార్, జాబు సతీష్, రాచకొండ కిరణ్, తోడేటి రాజీర్, బొల్లపల్లి శంకర్‌గౌడ్, సింగం శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్, దండే రమేష్, పంతకానీ రవి, ఆకుల తిరుపతి, పిడుగు రాజేందర్ తదితరులు ఉన్నారు.

ఖని జనరల్ ఆసుపత్రిలో గాల్ బ్లాడర్ ఆపరేషన్ విజయవంతం

కళ్యాణ్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మొట్ట మొదటి సారిగా శుక్రవారం ఓ వ్యక్తికి గాల్‌బ్లాడర్‌లో రాళ్లను ల్యాప్రోస్కోపి ద్వారా శస్త్ర చికిత్స విజయవంతం చేశారు. దామెర అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. గోదావరిఖనికి చెందిన రమేష్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా గాల్ బ్లాడర్‌లో రాళ్లతో బాధపడుతుండగా అతనికి శుక్రవారం వైద్యులు ల్యాప్రోస్కోపి నిర్వహించి చికిత్సను విజయంతం చేశారు.

అపస్మారక స్థితిలోకి వెళ్లిన మహిళ

గోదావరిఖని రాజేష్ థియేటర్ ప్రాంతానికి చెందిన కళ్యాణి గురువారం పురిటి నొప్పులతో బాధపడుతూ గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో చేరింది. ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. శ్వాసనరిగా తీసుకోలేక అపస్మారస్థితిలోకి వెళ్లినట్టు ఆమె భర్త నాగరాజు తెలిపారు. వైద్యులు చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమంగా ఉన్నట్టు పేర్కొన్నారు.